

మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం । 4 । నవంబర్। 2026 పేజీలు: 6

టూరిజం స్పాట్‌గా కమలాపూర్ చెరువు



– ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన

మనూర్, నవంబర్ 3 (మనం న్యూస్): మానూర్ మండల పరిధిలోని కమలాపూర్ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం పర్యాటక శాఖ అధికారులతో కలిసి చెరువును సందర్శించారు.

2



మూడు మండలాలను

కరువు మండలాలుగా గుర్తించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట నవంబర్ 03(మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

2





ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే

వరి ధాన్యం విక్రయించాలి



– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

– చిన్న కంజర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పటాన్‌చెరు, నవంబర్ 3 (మనం న్యూస్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు వరి ధాన్యం విక్రయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) రైతులకు సూచించారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.

2



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- చిన్న కంజర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పటాన్‌చెరు, నవంబర్ 3 (మనం న్యూస్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు వరి ధాన్యం విక్రయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) రైతులకు సూచించారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే గోదాములకు తరలించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి ఫోన్ ద్వారా సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కోరారు. అదేవిధంగా రైతులకు బకాయి ఉన్న ధాన్యం బోనస్ చెల్లింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, రామచందర్, వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

SIR ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. పెండింగ్ దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలి

- బీఎల్వోలు, సూపర్వైజర్లకు ఆర్డీవో సదానందం ఆదేశాలు

- ఈ నెల 18లోపు ఓటరు దరఖాస్తుల పరిష్కారం





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ నవంబర్ 03: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఖీఐఖ) కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో ఆర్డీవో సదానందం బీఎల్వోలు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సదానందం మాట్లాడుతూ.. ఖీఐఖ కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు, సూపర్వైజర్ల వద్ద ఫారం-6, 7, 8లకు సంబంధించి ఏవైనా దరఖాస్తులు పెండింగ్లో ఉంటే వాటిని ఈ నెల 18వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా సవరణ పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మాధవి, సీనియర్ అసిస్టెంట్ సరస్వతి, సూపర్వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

మూడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలి





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట నవంబర్ 03(మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఈ మూడు మండలాలను కూడా కరువు మండలాలుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో ఆయా మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన ఐదు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

ప్రజలు, రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరువు మండలాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

టూరిజం స్పాట్‌గా కమలాపూర్ చెరువు





- ఖోడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన

మనూర్, నవంబర్ 3 (మనం న్యూస్): మానూర్ మండల పరిధిలోని కమలాపూర్ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం పర్యాటక శాఖ అధికారులతో కలిసి చెరువును సందర్శించారు.

పర్యాటక శాఖ జిల్లా డీఈ శ్రీశైలంతో కలిసి చెరువు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పర్యాటకుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, కమలాపూర్ చెరువును ఒక అందమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం ద్వారా మానూర్ మండలంతో పాటు నారాయణఖేడ్ నియోజకవర్గానికి పర్యాటక రంగంలో గుర్తింపు తీసుకురావచ్చన్నారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.

మంజూరైన రూ.5 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, స్థానిక ప్రాంతాలకు కొత్త గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్, నాయకులు బి.రాజు, షారుఖాన్, సుబుర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఈ సోహెల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026

- ఆలోచనలను ప్రదర్శించడానికి యువ ఆవిష్కర్తలకు ఆహ్వానం

- భవిష్యత్తు నిర్మించుకోవడానికి రూ.50 లక్షల వరకు నగదు పురస్కారాలు

పటాన్ చెరు, నవంబర్ 3 (మనం న్యూస్) : దేశవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలను ఆహ్వానించి, వారి ఆలోచనలను తెలుసుకుని, వాటికి రెక్కలిచ్చేలా దాదాపు 50 లక్షల రూపాయల నగదు పురస్కారాలతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్నోవేషన్ ఛాలెంజ్ (జీఐసీ) 2026 ఆరవ ఎడిషన్ ను నిర్వహించనుంది. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యార్థి వెంచర్ ఛాలెంజ్, ఆశాజనకమైన ఆలోచనలను ప్రభావవంతమైన, విస్తరించ దగిన వెంచర్లుగా మార్చడానికి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల (10 నుంచి 12 తరగతులు), అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను, 2025 నుంచి పట్టభద్రులైన వారిని నిజ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే వినూత్న పరిష్కారాలను సమర్పించమని ఈ ఛాలెంజ్ ఆహ్వానిస్తోంది. ఈ పోటీలో జూనియర్, సీనియర్ అనే రెండు విభాగాలున్నాయి. ఇవి నగదు బహుమతులు, నిపుణుల మార్గదర్శకత్వం, వెంచర్ కోచింగ్, ఇంక్యుబేషన్ అవకాశాలు, భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్ లోకి ప్రవేశాన్ని కల్పిస్తాయి. జీఐసీ 2026 ఒక క్రమబద్ధమైన ప్రయాణంలో ఆన్ లైన్ స్క్రీనింగ్, వర్చువల్ బూట్ క్యాంప్, వ్యక్తిగత మార్గదర్శకత్వం వంటివి ఈనెల 20, 21 తేదీలలో ఆన్ లైన్ సెమీ-ఫైనల్స్ తో ప్రారంభమైన డిసెంబరు 11న గీతం హైదరాబాదులో జరిగే జాతీయ గ్రాండ్ ఫైనల్ తో ముగుస్తుంది. ఈ ఛాలెంజ్ వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి (క్లైమేట్ టెక్), సుస్థిరత, వ్యవసాయం, ఫుడ్ టెక్, ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, డీప్ టెక్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, క్రీడలు, ఫిట్ నెస్, నేరుగా వినియోగదారులకు (డీ2సీ), ప్రజలు నేరుగా కొనుగోలు చేసి వినియోగించే ఉత్పత్తుల బ్రాండులు (కన్స్యూమర్ బ్రాండ్స్) వంటి కీలక అంశాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. పోటీతో పాటు జీఐసీలో పాల్గొనే వారికి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశ్రమల అగ్రనేతలు, అనుభవజ్ఞులైన మెంటర్ల (మార్గదర్శుల)తో సంభాషించే అవకాశాలు లభిస్తాయి. ఈ రివార్డులలో సీనియర్ ట్రాక్ లో రెండు లక్షల రూపాయల వరకు నగదు బహుమతులు, గీతం జీ-ఖీఆఐలో ఆరు నెలల ఇంక్యుబేషన్ అవకాశాలుంటాయి. జూనియర్ ట్రాక్ ఫైనలిస్టుల కోసం లీడ్ ప్రోగ్రామ్ తో పాటు ఒక ఏడాది పాటు వ్యక్తిగతంగా వెంచర్ కోచింగ్ ఉన్నాయి. ఇవేగాక, ఉత్తమ సామాజిక ప్రభావ వ్యాపార ఆలోచన అవార్డు, లెబెన్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు, డాక్టర్ జీవీవీ రావు యంగ్ ఇంజనీర్ డ్రీమర్ అవార్డులు వంటి ప్రత్యేక గుర్తింపులు కూడా ఉన్నాయి. భాగస్వాముల బలమైన నెట్ వర్కు మద్దతుతో ఐదు వేలకు పైగా స్టార్టప్ ఆలోచనలు, వందకు పైగా పిచ్ లు, 50కి పైగా జ్యూరీ సభ్యులు, 30కి పైగా భాగస్వాములు, 29 రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ఒకచోట చేర్చి, భారతదేశ విద్యార్థి ఆవిష్కరణ, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడమే జీఐసీ లక్ష్యం. ఇందులో పాల్గొనాలని అభిలషించే వారు ఈనెల 7వ తేదీలోగా తమ పేర్లను జీఐసీ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 90630 65811, 83283 34930 నంబర్లను సంప్రదించాలి లేదా జ్ఞీఛిజ్ఞీర్ఝుఛ్ఛీం కు ఈ-మెయిల్ చేయాలి.

ఆసియా ర్యాంకింగ్స్‌లో ఐఐటీ హైదరాబాద్ దూకుడు

19 స్థానాలు మెరుగుదల.. 251వ ర్యాంకు కైవసం

పరిశోధనలు, అధ్యాపకుల ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు

కంది, నవంబర్ 3 (మనం న్యూస్): ఐఐటీ హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటింది. ఖఖి ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2027లో 19 స్థానాలు మెరుగుపరుచుకుని 251వ ర్యాంకును సాధించింది. గత ఏడాది 270వ స్థానంలో నిలిచిన సంస్థ ఈసారి 251వ స్థానానికి చేరుకోవడం విశేషం. పరిశోధనా ఉత్పాదకత, అధ్యాపకుల అర్హతలు, విద్యా ప్రతిష్ఠలో మెరుగైన పనితీరు కనబరిచి ఆసియా స్థాయిలో గుర్తింపు పొందింది.

తాజా ర్యాంకింగ్స్ ఐఐటీ హైదరాబాద్ అధిగమించిన విద్యాసంస్థల శాతం 82.5 నుంచి 85.5కు పెరిగింది. సాంకేతిక విద్య, డీప్‌టెక్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తూ సంస్థ సాధిస్తున్న ప్రగతికి ఈ ర్యాంకు నిదర్శనంగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ.. అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బంది సమష్టి కృషితోనే ఈ పురోగతి సాధ్యమైందన్నారు. విద్య, పరిశోధనలను సాంకేతిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

ఇప్పటికే జాతీయ స్థాయిలోనూ ఐఐటీ హైదరాబాద్ తన ప్రత్యేకతను చాటుకుంది. ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఏడో స్థానం, ఇన్నోవేషన్ విభాగంలో ఆరో స్థానం సాధించింది. క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్స్-2027లో 588వ స్థానంలో నిలిచింది. పరిశోధనలు, పేటెంట్లు, స్టార్టప్ల రంగాల్లోనూ గణనీయమైన ప్రగతి సాధిస్తోంది. ఇప్పటివరకు 850కి పైగా పేటెంట్లు నమోదు కాగా, 300కు పైగా స్టార్టప్లకు సంస్థ వేదికగా నిలిచింది. 6,110 మందికి పైగా విద్యార్థులతో విద్యా, పరిశోధనా రంగాల్లో మరింత విస్తరిస్తోంది.

కంది నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న ఐఐటీ హైదరాబాద్.. విద్య, పరిశోధన, ఆవిష్కరణలతో దేశ సాంకేతిక రంగానికి కీలక కేంద్రంగా నిలుస్తోంది.



అర్హులందరికీ స్మార్ట్ కార్డులు అందిస్తాం

- హంగిర్గా(కె) సర్పంచ్ శాంతికుమార్



నారాయణఖేడ్, నవంబర్ 3 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలంలోని హంగిర్గా(కె) గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన రేషన్ లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

పాత రేషన్ కార్డుల స్థానంలో మరింత ఆధునికంగా, పారదర్శకంగా, సురక్షితంగా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చింది. క్యూఆర్ కోడ్ తో కూడిన ఈ కొత్త కార్డుల వల్ల నకిలీ కార్డులకు చెక్ పెట్టడంతో పాటు, రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. లబ్ధిదారుల వివరాలు పూర్తిగా డిజిటలైజ్ చేయడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అర్హులకు చేరతాయని పేర్కొన్నారు.

ఈ పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శాంతికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తోందని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరైనా మిగిలిపోతే పంచాయతీని సంప్రదించాలని సూచించారు. కొత్త కార్డులను లబ్ధిదారులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి మాదప్ప, మాజీ సర్పంచ్ మనోహర్, గ్రామ పెద్దలు ముంబ శరణప్ప, వడ్ల నాగన్న, కోనే విజయకుమార్, మేస్త్రి రాజు, రేషన్ డీలర్, గ్రామస్తులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతున్నాయని, కొత్త కార్డుల వల్ల మరింత సులభంగా రేషన్ పొందవచ్చని ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

డోలారోహణ కార్యక్రమం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

మనం న్యూస్ న్యాల్కల్ మండలం నవంబర్ 03: న్యాల్కల్ మండలం పరిధిలోని మల్గి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సిద్ధారెడ్డి మనవరాలి డోలారోహణ కార్యక్రమంలో మంగళవారం నాడు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు. తట్టు నారాయణ, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జెట్టెండ మారుతి, మాజీ ఎంపీటీసీ శ్రీపద్, బీఆర్ఎస్వీ నాయకులు ఫయాజ్ పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






అల్లోల్ రోడ్డు సమస్యపై తన్నీరు హరీష్ రావును కలిసిన సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి

హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్లో పలువురి చేరిక

జహీరాబాద్ నవంబరు 3 మనం న్యూస్: జహీరాబాద్ మండలం అల్లోల్ గ్రామాభివృద్ధి తోపాటు ప్రధానంగా ఆ గ్రామ రోడ్డు సమస్య పరిష్కారమే లక్ష్యంగా సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారంనాడు బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ మల్కాపూరం శివకుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అల్లోల్ గ్రామానికి సంబంధించిన రోడ్డు సమస్యను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, ఇతర పార్టీల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతో గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో భరోడి వెంకటేశం, టి. లక్ష్మారెడ్డి, చల్లా నరేష్ రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో అల్లోల్ సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు చి. వీరన్న, శ్యామ్, అలోక్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పి. ప్రభాకర్, అనిల్ కుమార్, సయ్యద్ తాహెర్ అలీ, సంజీవరెడ్డి, బాల్‌రాజ్, బస్వరాజ్, ముల్తానీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికి, ఆల్లోల్ గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.



ఆటో బైక్ 'డీ' పలువురికి గాయాలు

హత్నూర (మనం న్యూస్) నవంబర్ 3: హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారి తుర్కల ఖానాపూర్ శివారులోని సాల్వెంట్ పరిశ్రమ సమీపంలో మంగళవారం నాడు రాత్రి ఆటో బైక్ లు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి. సంగారెడ్డి వైపునుంచి ప్రయాణీకులతో దౌల్తాబాద్ వస్తున్న ఆటో, దౌల్తాబాద్ నుంచి స్వంత గ్రామమైన చందాపూర్ కు బైక్ లు డీ కొనడముతో ఆటోలో ప్రయాణిస్తున్న వారితో పాటు చందాపూర్ కు చెందిన సుదర్శన్, గణేష్ లకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.ఇరువురి వాహనాలు సైతం ధ్వంసం అయినట్లు స్థానికులు చెప్పారు.క్షతగాత్రులను సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి 108ద్వారా తీసుకెళ్లినట్లు స్థానికులు చెప్పారు. తదుపరి దర్యాప్తు విషయాలు పోలీసుల ద్వారా తెలియాల్సి ఉంది.

దొమ్మాటి సాంబయ్యకే ఎమ్మెల్సీ ఇవ్వాలి!

త్యాగానికి గుర్తింపు.. విధేయతకు గౌరవం.. ఎస్సీ మాదిగ నాయకత్వానికి న్యాయం చేయాలి!

టివైజేఎఫ్ అధ్యక్షులు డాక్టరు జితేందర్ రావు తనుగుల



జహీరాబాద్ నవంబరు 3 మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతూ, పార్టీ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసంతో కొనసాగుతున్న దొమ్మాటి సాంబయ్యకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని తెలంగాణ యూత్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టివైజేఎఫ్) రాష్ట్ర శాఖ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు డాక్టరు జితేందర్ రావు తనుగుల కోరారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన నాయకులను గుర్తించడం కాంగ్రెస్ నాయకత్వం బాధ్యతనని ఆయన గుర్తు చేశారు.ఎంపీ టికెట్ విషయంలో తొలుత అభ్యర్థిగా ప్రకటించి, అనంతరం కావ్యకు అవకాశం కల్పించినప్పటికీ సాంబయ్య పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ఎలాంటి అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించారని, ఇది ఆయన రాజకీయ నిబద్ధతకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.పార్టీ కోసం పనిచేసిన నాయకుడికి పదవి దక్కనప్పుడు కూడా విధేయతతో కొనసాగడం సాధారణ విషయం కాదన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అధిష్టానం అతని అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకోవాలి ఆయన సూచించారు. అలాంటి నాయకుడిని గుర్తించి గౌరవించినప్పుడే కార్యకర్తల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తనుగుల అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి వక్కాణించారు. దొమ్మాటి సాంబయ్యకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, కష్టపడిన నాయకుల పట్ల తన నిబద్ధతకు చాటిచెప్పినట్లవు తుందని ఆయన మరోమారు గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానం మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సాంబయ్య పేరుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.పదవుల కోసం పార్టీని ఆశ్రయించే నాయకులు కాదు.. పార్టీ కోసం పదవులను త్యాగం చేసే నాయకులే నిజమైన కార్యకర్తలని అన్నారు. అలాంటి దొమ్మాటి సాంబయ్యకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సముచిత గౌరవం కల్పించాలని డాక్టరు జితేందర్ రావు తనుగుల విజ్ఞప్తి చేశారు.

తలారి నర్సింలు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరం లోటు

ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం శ్రద్ధాంజలి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



మనం న్యూస్ కొండాపూర్ నవంబర్ 3: కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండలం నాయకు లు మారేపల్లి గ్రామానికి చెందిన తలారి నర్సింహులు నవంబర్ రెండవ తేదీ నాడు చనిపోవడం స్వర్గస్తులైనారు అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ స్నేహపూర్వకంగా మెలిగేమంచి మనసు న నాయకుడు తులారి నర్సింలు అనివారు అన్నారు గతంలో బి ఎస్ పి పార్టీ తరపున సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రజలకు సుపరిచితులైనారు వారి అకాల మరణం ఎంతో బాధ కరం మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను ఈ బాధను తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని కోరుకుంటున్నాను ....

టిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు కుటుంబానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వారికి ధైర్యం చెబుతూ ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయము అందించడం జరిగింది.. పార్టీ కార్యకర్తలను సభ్యులను కుటుంబ సభ్యులుగా భావిస్తామని వారికి ఏ ఆపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు..

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు లు కవిట్టల్ . పార్టీ సీనియర్ నాయకులు మల్లా గౌడ్ గ్రామ సర్పంచ్ సంగీత అనిల్ కుమార్. సొసైటీ చైర్మన్ రాజుగారు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రుక్ముద్దీన్. సైదాపూర్ బి ఆర్ ఎస్ నాయకులు రామ గౌడ్.. మల్లెపల్లి మాజీ సర్పంచ్ జగదీశ్వర్.. గారకుర్తి బి ఆర్ ఎస్ నాయకులు.. రామ్ చందర్. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డి నాగయ్య.. సత్యానందం.

గ్రామ నాయకులు స్వామి. బి నర్సింలు గ్రామంలో ఉన్నటువంటి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఖైదీల సమస్యలపై న్యాయ సేవాధికార సంస్థ ఆరా

కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



కంది , మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించి ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, న్యాయ సహాయం, వారి సమస్యలను పరిశీలించారు. జైలులోని వివిధ విభాగాలను సందర్శించి ఖైదీలతో నేరుగా మాట్లాడి ఆహారం, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలపై ఆరా తీశారు.

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, న్యాయపరమైన సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విడుదల అనంతరం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేలా చట్టంపై అవగాహన, అవసరమైన మార్గదర్శకత్వం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు

బొల్లారంలో బోరు బండిని సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



ఐడీఏ బొల్లారం:నవంబర్:03;మనం న్యూస్; సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బొల్లారంలో అనుమతులు లేకుండా బోరు తవ్వకాలు చేపడుతున్న బోరు బండిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు రంగంలోకి దిగిన అధికారులు బోరు తవ్వకాలను అడ్డుకుని, బోరు బండిని పోలీస్ స్టేషన్కు తరలించి సీజ్ చేశారు.

ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బోరు తవ్వకాలపై నిషేధం విధించింది. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేస్తుండటంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి బోరు బండిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంటోనీ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బోర్లు వేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూగర్భ జలాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రి కార్మికుల తొలగింపుపై సచివాలయంలో సిఐటియు వినతి

వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీల కార్యాలయాల్లో వినతుల సమర్పణ

కార్మికులను తొలగించకుండా సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామన్న అధికారులు

కార్మికులను తొలగిస్తే ఉద్యమం...

మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్



జహీరాబాద్ నవంబరు 3 మనం న్యూస్: జహీరాబాద్ వైద్య విధాన పరిషత్తు ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తగ్గిస్తామని లేదా తొలగిస్తామన్న అంశంపై మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో హైదరాబాదు సచివాలయం లోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ప్రిన్సిపాల్ సెక్రెటరీలకు వారి,వారి కార్యాలయాల్లో వేర్వేరుగా వినతి పత్రాలను మంగళవారంనాడు (సిఐటియు ఆధ్వర్యంలో) ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ లు మాట్లాడుతూ జహీరాబాద్ హస్పిటల్ లో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తామంటే ఊరుకునేది లేదని కార్మికులను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులను యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వంద బెడ్ల కెపాసిటీ ఉన్న హాస్పిటల్ పేరుతో 208 బెడ్ కెపాసిటీ ఆధారంగా తీసుకున్న కార్మికులను తొలగిస్తామనడం సరైనది కాదని హాస్పిటల్లో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల సంఖ్యతో కూడా ఏమాత్రం పని తగ్గలేదని పని భారం కూడా విపరీతంగా ఉందని హాస్పిటల్ విస్తీర్ణం, బిల్డింగులతో పోలిస్తే ప్రస్తుతమున్న కార్మికుల పని విపరీతంగా ఉందని ఏ రకంగా కార్మికుల్ని తొలగిస్తారని వారు ప్రశ్నించారు. తక్షణమే కార్మికులను తొలగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా అధికారులు స్పందిస్తూ ఆ రకంగా తొలగించడానికి లేదని అవసరమైన సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యూనియన్(సిఐటియు) గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు పవన్, వసీం, సబిత తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో మగ్దుంపూర్ విద్యార్థిని ప్రతిభ

జోనల్ స్థాయి పోటీల్లో సత్తా చాటిన సాత్విక



నంగునూరు నవంబర్ 03 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని గంగరబోయిన సాత్విక సత్తా చాటింది. జోనల్ స్థాయి పోటీలలో సంగారెడ్డి, మెదక్ జిల్లాలపై విజయం సాధించి సిద్ధిపేట జట్టు విజేతగా నిలవడంలో సిద్ధిపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన సాత్విక కీలక పాత్ర పోషించింది. అండర్-14 బాలికల జట్టుకు ఎంపికై రాణిస్తున్న సాత్విక వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజు సారథ్యంలో వాలీబాల్ క్రీడలో మెళకువలు నేర్చుకుంది.

జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి సిద్ధిపేట జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సాత్వికను, సాత్వికకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్మీరు రాజయ్య, అనరాజు స్వప్న తదితరులు అభినందించారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలి

మనం న్యూస్ కొండాపూర్ నవంబర్ 3: సిఐటియు కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు కొండాపూర్ మెడికల్ ఆఫీసర్ గారికి ఆశా వర్కర్ల సమస్యల సాధన కోసం డిసెంబర్ 15 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మె నోటీసును మెడికల్ ఆఫీసర్కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మాజీ నాయకులు రాజయ్య బాబురావు లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా ప్రజలకు గర్భిణీలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఫిక్స్డ్ వేతనం 18000 అధికారంలోకి వస్తే ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, అయినా అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఆశా వర్కర్లను కు మోసం చేసిందని అన్నారు, ఆశ



వర్కర్లకు పిక్స్డ్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కలిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,ఆక్సిమీటర్లు ట్రైనింగ్ చేసిన ఆశా వర్కర్లను ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు, ఆశలకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలు ఇవ్వాలని అన్నారు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి, పారితోషకంలో సగం పింఛన్ ఆశా వర్కర్లకు ఇవ్వాలని కోరినారు, ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఆశాలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు కొండాపూర్ మండల కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు డిసెంబర్ 15 నాటికి సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తుల్జమ్మ, యూనియన్ నాయకులు విజేత, వినోద, ప్రమీల తదితర ఆశాలు ఉన్నారు

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



కంది, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందిన ఘటన సంగారెడ్డి మండలం కంది గ్రామ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శంకర్పల్లి మండలం గజులగూడెం గ్రామానికి చెందిన యెల్లకొండ నరసింహులు, అతని భార్య మౌనిక సోమవారం రాత్రి కారులో శంకర్పల్లి నుంచి సంగారెడ్డి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో కంది గ్రామం వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నరసింహులు (40), మౌనిక (33)కు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగంగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారించారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

నంగునూరు మండల
డీవై ఎఫ్ఐ కన్వీనర్గా తాళ్లపల్లి ప్రణయ్



నంగునూరు, నవంబరు మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నంగునూరు మండల సమన్వయకర్తగా రాజగోపాల పేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రణయ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ.. మండలంలోని యువత, నిరుద్యోగ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంతోమంది యువకులు చదువులు పూర్తి చేసుకున్నప్పటికీ తగిన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మండలంలో పరిశ్రమలు, ప్రైవేటు సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏర్పాటు చేసే పరిశ్రమలు, సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీవైఎఫ్ఐ నూతన మండల కన్వీనర్ గా ఎన్నికైన తాళ్ళపల్లి ప్రణయ్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల సాధన కోసం యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

అక్రమ నీటి వ్యాపారంపై హైడ్రా, రెవెన్యూ అధికారుల కొరడా!





- వరుసగా రెండో రోజూ కొనసాగిన తనిఖీలు
- అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి నిల్వ కేంద్రాల ధ్వంసం
- అధికారుల చర్యలపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

రామచంద్రాపురం, నవంబర్ 3 (మనం న్యూస్): తెల్లాపూర్ డివిజన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా, రామచంద్రాపురం మండల రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేసే లక్ష్యంతో వరుసగా రెండో రోజైన మంగళవారం కూడా సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి నిల్వ కేంద్రాలను గుర్తించి ధ్వంసం చేశారు.

కొంతకాలంగా ఆయా ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నీటిని నిల్వ చేసి వ్యాపారం నిర్వహిస్తున్నారంటూ స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన హైడ్రా, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యలను గుర్తించి, అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టేందుకు అధికారులు చేపట్టిన చర్యలపై తెల్లాపూర్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైడ్రా, రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు తిరిగి కొనసాగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అక్రమ నీటి వ్యాపారానికి శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్లో బీజేపీ మహా పాదయాత్ర

- భారతి నగర్ నుంచి భారీగా తరలివెళ్లిన కమలం శ్రేణులు
- పాదయాత్రలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి, సునంద కృష్ణమూర్తి



రామచంద్రాపురం, నవంబర్ 3 (మనం న్యూస్): ప్రజాస్వామ్య పరిరక్షణ, అరాచక పాలనకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 2న హైదరాబాద్లో నిర్వహించిన 'లోకతంత్ర బచావో - అరాచకత హటావో' మహా పాదయాత్రలో సంగారెడ్డి జిల్లా బీజేపీ స్పోరట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి, సునంద కృష్ణమూర్తి పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాయి.

భారతి నగర్ డివిజన్ నుంచి కంజర్ల కృష్ణమూర్తి నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేక బస్సులో మియాపూర్ మెట్రో స్టేషన్కు చేరుకున్నారు. అక్కడి నుంచి మెట్రో రైలులో ప్రయాణించి పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభమైన మహా పాదయాత్ర ఎంజే మార్కెట్ వరకు కొనసాగిందని, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించినట్టు తెలిపారు..ఈ సందర్భంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఇండియా కూటమి పార్టీలపై అమిత్ షా విమర్శలు గుప్పించారని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ చేపట్టిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివచ్చారని కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ నుంచి సునంద కృష్ణమూర్తితో పాటు అనిత, ఊర్మిళ, అంజలి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలకు తగ్గ స్కిల్ అవసరం

మహీంద్రా అండ్ మహీంద్రా ట్రైనర్ అమూల్య



జహీరాబాద్ నవంబరు 3 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే మహేంద్ర అండ్ మహీంద్రా ప్రైడ్ క్లాసెస్ ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు చింతల హరికుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరానికి ట్రైనర్ గా విచ్చేసినటువంటి అమూల్య మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందాలంటే డిగ్రీతోపాటు ఎంప్లాయిమెంట్ స్కిల్స్ అవసరమని అన్నారు. దీనిలో భాగంగా టాస్క్ విద్యార్థులు ఇంటర్వ్యూ ప్రిపరేషన్, టైం మేనేజ్మెంట్ ,ప్రొఫెషనల్ ఎథిక్స్ ప్రొఫెషనల్ కమ్యూనికేషన్స్ ,గ్రూప్ డిస్కషన్ ,టైం మేనేజ్మెంట్, రెస్యూమ్ ప్రిపరేషన్ మొదలగు అంశాలు ఈ శిక్షణ శిబిరంలో పొందుతారని తెలియజేశారు అంతేకాక ఇది గ్రామీణ విద్యార్థులకు ఎంతగానో ఉపాధి అవకాశాలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా ట్రైనింగ్ పొందినటువంటి విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ద్వారా ప్రశంసా పత్రాలు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో-ఆర్డినేటరు నర్సిములు, అధ్యాపకులు నందు గౌడ్, దత్తు, రమేష్, నవీన, నిఖిత, దీపిక, శ్వేత, జగదేవి, ఆయేషా, టాస్క్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

